ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

సంక్షిప్తి

రాష్ట్ర ఉత్సవాలు – ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రసిద్ధ వ్యక్తుల జయంతి / వర్ధంతి వార్షికోత్సవాలను రాష్ట్ర వేడుకగా ప్రకటించడం – ఉత్తరువులు – జారీచేయడమయింది.

సాధారణ పరిపాలన (ప్రోటోకాల్.బి) శాఖ

జి.ఓ.ఎంఎస్.నెం.21 **తేది : 14 -02-2019**

చదవండి.

ఉత్తరువు

క్రింద తెలిపిన ప్రసిద్ధ వ్యక్తుల జయంతి / వర్ధంతి వార్షికోత్సవాలను రాష్ట్ర వేడుకగా జరపాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది.

జయంతి ఉత్సవాలు :

1. **శ్రీ బళ్ళారి రాఘవ (తాడిపత్రి రాఘవాచార్యులు) :** ప్రతి సంవత్సరం జనన తేదీ అయిన ఆగష్టు 2న.
2. **త్రిపురనేని రామస్వామి చౌదరి :** ప్రతి సంవత్సరం జనన తేదీ అయిన జనవరి 15న.
3. **పుట్టపర్తి నారాయణాచార్యులు :** ప్రతి సంవత్సరం జనన తేదీ అయిన మార్చి 28న.

వర్ధంతి ఉత్సవాలు :

1. **ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి :** ప్రతి సంవత్సరం ఫిబ్రవరి, 22న వర్ధంతి.
2. **అల్లూరి సీతారామరాజు :** ప్రతి సంవత్సరం మే, 7న వర్ధంతి
3. **శ్రీ పొట్టి శ్రీరాములు :** ప్రతి సంవత్సరం డిసెంబరు, 15న వర్ధంతి.

2. అన్ని సచివాలయ శాఖలు, రాష్ట్రంలోని శాఖాధిపతులు మరియు కలెక్టర్ & జిల్లా మేజిస్ట్రేట్ లు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి సంవత్సరం పై (1)వ పేరాలో పేర్కొన్న ప్రసిద్ధ వ్యక్తుల జయంతి / వర్ధంతి వార్షికోత్సవాలను రాష్ట్ర వేడుకగా తగురీతిలో జరపాలని ఆదేశించడమయింది.

3. వైఏటి & సి శాఖ / సంబంధిత జిల్లా పరిపాలన యంత్రాంగం వారికి కేటాయించిన రెగ్యులర్ బడ్జెటులోనే ఈ వ్యయాన్ని భరించడమవుతుంది.

4. పై (1)వ పేరాలో పేర్కొన్నట్లుగా రాష్ట్ర వేడుకగా ప్రసిద్ధ వ్యక్తుల యొక్క జయంతి / వర్ధంతి వార్షికోత్సవాలను జరుపుతున్న సమయంలో అనుసరించవలసిన విధివిధానాలను ఖరారు చేయవలసిందిగాను, పాటింపు నిమిత్తం సంబంధిత శాఖలన్నింటికి తెలియజేయవలసిందిగా వైఏటి & సి శాఖను కోరడమయింది.

(ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ గారి ఉత్తర్వులు మేరకు వారి పేరు మీదగా జారీ చేయడమైనది.)

శ్రీకాంత్ నాగులాపల్లి

ప్రభుత్వ కార్యదర్శి (రాజకీయ)

ఈ క్రింది వారికి

వైఏటి & సి శాఖ.

సచివాలయంలోని అన్ని శాఖలు.

అన్ని శాఖాధిపతుల కార్యాలయాలు.

కలెక్టర్లు & జిల్లా మేజిస్ట్రేట్లందరికీ.

ఆంధ్రప్రదేశ్ సమాచార మరియు పౌర సంబంధాల శాఖ కమీషనరు.

(ప్రింట్ / ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా విస్తృత ప్రచారాన్ని ఇవ్వాలనే అభ్యర్థనతో)

ఆంధ్రప్రదేశ్ పోలీస్ డైరెక్టర్ జనరల్.

క్రింది వారికి ప్రతులు

గవర్నరు గారి ముఖ్య కార్యదర్శికి.

ముఖ్యమంత్రి గారి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పిఎస్‌కి

ప్రధాన కార్యదర్శి గారి పి.ఎస్‌కు.

ప్రభుత్వ కార్యదర్శి గారి (పొలిటికల్) పిఎస్‌కి.

ప్రభుత్వ అదనపు కార్యదర్శి (పొటోకాల్) గారి పిఎస్‌కి

సాధారణ పరిపాలన (ఎస్.బి).

స్టాక్ ఫైల్ / విడి ప్రతులు.

//ఉత్తర్వుల మేరకు జారీ చేయడమైనది//

విభాగాధికారి